క్లుప్తంగా

సుకన్య సమృద్ధి యోజనపై అవగాహన



మేళాలో ఖాతా పుస్తకాన్ని అందిస్తున్న పోస్టల్ ఎస్పీ ఆసిఫ్

ఏలూరు (టూటౌన్) : తపాలా శాఖ ఆధ్వర్యంలో సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏలూరు డివిజన్ పోస్టల్ సూపరింటిండెంట్ ఎండీ ఆసిఫ్ కోరారు. సుకన్య సమృద్ధి యోజన మేళాలో భాగంగా స్థానిక కోటదిబ్బలోని పెద్ద పోస్టాఫీస్ వద్ద గురువారం సుకన్య పథకంపై అవగాహన కల్పించారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఆడపిల్లల తల్లులకు కొత్తగా ప్రారంభించిన ఖాతా పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏలూరు హెడ్ పోస్టాఫీస్ పోస్టు మాస్టర్ జి.గంగాధరరావు, పోస్టల్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ సర్కిల్ కార్యదర్శి డి.నాగేంద్ర కుమార్, ఐపి దుర్గారావు, అభిషేక్, డీపీఓ బీఎస్‌వీ సత్యనారాయణ, ఏపీఎం ఎం.నారాయణరావు, డివిజనల్ కార్యదర్శి జి.వెంకటరావు, జమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

12న అక్షరం ఆర్ట్స్ వార్షికోత్సవం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక అక్షరం ఆర్ట్స్ సాంస్కృతిక సంస్థ 25వ వార్షికోత్సవం ఈ నెల 12న నిర్వహించనున్నట్టు ఆ సంస్థ వ్యవస్థాపకుడు డి.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక రామకృష్ణాపురంలోని సాహిత్య మండలి హాలులో ఉదయం 10.30 గంటల నుంచి ఈ వార్షికోత్సవాలు ప్రారంభమౌతాయని పేర్కొన్నారు. తాను రచించిన రత్న రాశులు అనే విభిన్న భావాల విపంచిక, ఆటవెలదుల ద్విశతి అభిగీతిక గ్రంథం ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. నాట్యాచారిణి మేదరమెట్ల శిరీషకు నాట్య మయూరి బిరుదు ప్రదానం చేస్తామని, ఆమె శిష్యులకు అక్షరం ఆత్మీయ పురస్కారాలు అందజేస్తామని వివరించారు. ఉత్సవాలకు రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. నగరానికి చెందిన కళాకారులు, కళాభిమానులు, రచయితలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వైఎస్సార్ సీపీతోనే ముస్లింల ఆత్మ గౌరవం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వైఎస్సార్‌సీపీతోనే ముస్లింల ఆత్మగౌరవమని ఏలూరు జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ కామిల్ జమ గురువారం నగరంలో నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. టీడీపీ హయాంలో ముస్లింలకు ఎలాంటి ప్రాధాన్యయత ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండగా చంద్రబాబు టోపీలు పెట్టుకుని ఫొటోలు దిగి ముస్లింలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపైనా, రాష్ట్ర ప్రభుత్వంపైనా నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నాడు గుంటూరు జిల్లా దాచేపల్లిలో మైనారిటీ బాలికపై అత్యాచారాన్ని నిరశిస్తూ న్యాయం చేయాలని రోడ్డెక్కిన ముస్లింలపై హత్యాయత్నం కేసు నమోదు చేయడాన్ని మరువదన్నారు. నేడు జగన్ మైనార్టీలకు రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందే దిశగా పలు పదవులు కేటాయించారని, గత ఎన్నికల్లో ఐదు ఎమ్మెల్యే స్థానాలను ముస్లిం మైనార్టీలకు కేటాయించారని చెప్పారు. మైనార్టీలు చంద్రబాబును నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. సమావేశంలో వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ అక్బర్, డైరెక్టర్ అబ్దుల్ రవూఫ్ పాల్గొన్నారు.

అన్నసమారాధన

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఉరుసు ఉత్సవాల్లో భాగంగా మెయిన్ బజారులోని హజరత్ మౌలా అలీ దర్గాలో గురువారం అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం దర్గాలో దీపారాధన భక్తిశ్రద్ధలతో చేశారు. కార్యక్రమంలో దర్గా వంశపారంపర్య ముజావర్ ఎండీ వజీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

నువ్వే మా నమ్మకం జగనన్న

- ఎమ్మెల్యే ఆళ్ల నాని
- 29వ డివిజన్‌లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల ఆత్మీయ సమావేశం



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాని, మేయర్ నూర్జహాన్, ఇడా చైర్‌పర్సన్ ఈశ్వరి తదితరులు



ఎమ్మెల్యే నానికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వేదకుమారి

ఏలూరు టౌన్ : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శవంతమైన, పారదర్శక పాలన అందిస్తున్నారని, ఆయన పాలన ఫలాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఆయా క్లస్టర్లలో గృహ సారథులు కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరులోని 29వ డివిజన్‌లోని టైటస్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ ఉచ్చుల సుజిత సన్నీ ఆధ్వర్యంలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ సుజిత, సన్నీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగనన్న సంక్షేమ పాలనలో ప్రజలకు పథకాలను మరింత చేరువ చేయాలని కోరారు. నువ్వే మా నమ్మకం జగనన్న అనే కార్యక్రమాన్ని ప్రతి ఇంటికీ అందజేయాలని, ఆయా క్లస్టర్లలో గృహ సారథులు కీలక పాత్రపోషించాలని సూచించారు. అర్హులందరికీ పథకాలు అందకపోతే వారి సమస్యను పరిష్కరించి, వారికీ పథకాలు అందేలా అలసత్వం ప్రదర్శించకూండా కృషి చేయాలన్నారు. మీ సేవలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, భవిష్యత్తులో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తోడుగా ఉంటారని తెలిపారు. సమావేశంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ, మాజీ చైర్మన్ కంచన రామకృష్ణ, మహిళా నాయకులు నున్న స్వాతిశ్రీదేవి, పార్టీ సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్, ఏలూరు టూటౌన్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ అమీనా అన్సారీ, మైనార్టీ సెల్ నాయకులు మహ్మద్ రియాజ్ ఆలీఖాన్, కార్పొరేటర్లు జిజ్జువరపు విజయనిర్మల, తుమరాడ స్రవంతి, పొలిమేర దాసు, దేవరకొండ శ్రీనివాస్, జయకర్, లీగల్‌సెల్ ప్రత్తిపాటి తంబి, పార్టీ నాయకులు బండారు కిరణ్, కిలాడి దుర్గారావు, నున్న కిషోర్, నిడికొండ నరేంద్ర, వైఎస్‌వీ శివరావు, జిజ్జువరపు రమేష్, విశల చంద్రశేఖర్, పార్వతి, పిట్టా ధనుంజయ్, పుల్లారావు, సుభాష్, జగదీష్, నాగేశ్వరరావు, పొలిమేర హరికృష్ణ, తోటకూర కిషోర్ తదితరులు ఉన్నారు.

నిస్వార్థ సేవలకు ప్రాధాన్యత

ఏలూరు టౌన్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోన్న వైఎస్సార్‌సీపీ బలోపేతానికి నిస్వార్థంగా సేవలు అందిస్తోన్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉంటారని, సముచిత స్థానం కల్పిస్తారని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. విజయవాడలోని దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా, కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమితులయిన తోత్తడి వేదకుమారి బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. దెందులూరు మాజీ సర్పంచ్‌గా, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలిగా సుదీర్ఘకాలం వేదకుమారి పార్టీ పటిష్టానికి కృషి చేశారని కొనియాడారు.

రేపు అమలోద్భవి ఆలయ వార్షికోత్సవం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక బిషప్ హౌస్ ప్రాంగణంలోని అమలోద్భవి మాత కథిడ్రల్ ఆలయ వార్షికోత్సవం ఈ నెల 11న నిర్వహించనున్నట్టు విచారణ కర్త ఫాదర్ మైఖేల్ ఇంజమాల ఒక ప్రకటనలో తెలిపారు. లూర్థుమాత మహోత్సవాలు కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 5.30 గంటలకు మరియతల్లి స్వరూపంతో అపొస్తులుల రాజ్ఞి పీఐఎంఈ సెమినరీ నుంచి కథిడ్రల్ ఆలయం వరకు భారీ ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఏలూరు పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు ఆధ్వర్యంలో సమష్టి దివ్య బలిపూజ, అనంతరం కథిడ్రల్ బృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారని వివరించారు. మార్చి 10 నుంచి 12వ తేదీ వరకు తపస్సుకాల స్వస్థత కూటములు కథిడ్రల్ ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తామని, ఈ కూటాల్లో ముఖ్య ప్రసంగికులుగా ఆదిలాబాద్ పీఠాధిపతి ప్రిన్స్ ఆంటోని, వారి బృందం పాల్గొంటారని వివరించారు.

పండ్లు, నిత్యావసరాల పంపిణీ

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం గురువారం నగరంలో నిర్వహించారు. స్థానిక గ్రీన్ సిటీలోని వృద్ధులకు పండ్లు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. నాయకులు పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం

ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి యువత ముందుకు రావాలని జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై స్థానిక సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులకు గురువారం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువత మేలుకో, భవితను మలచుకో, డ్రగ్స్ వదులుకో అనే నినాదంతో కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండాలో అవగాహన కల్పిస్తున్నామని, ముఖ్యమైన ప్రదేశాల్లో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా అనే ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఒకసారి డ్రగ్స్‌కి అలవాటయితే జీవితాన్ని అధఃపాతాళానికి తీసుకువెళతాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగంపై ఏలూరు పోలీస్ కంట్రోల్ రూమ్ ఫోన్ 83329 59175కు, జిల్లా వాట్స్ యాప్ నెంబర్ 95503 51100కు మెసేజ్ చేయవచ్చని, ఎస్ఈబీ టోల్ ఫ్రీ నెంబర్ 14500కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఎన్.సూర్య చంద్రరావు మాట్లాడారు. విద్యార్థులతో మాదక ద్రవ్యాలు వినియోగించమని మాదక ద్రవ్యాలు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రచారం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ కేవీ రావు, ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ వి.రవి కుమార్, అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటిండెంట్ అమర బాబు, ఏలూరు త్రి టౌన్ ఇన్స్‌పెక్టర్ వర ప్రసాద్, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ కృష్ణ ధన రాజు, ఏలూరు ఎస్ఈబీ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస రెడ్డి, ఏలూరు 3 టౌన్ ఎస్ఐ శంకర్, పోలీస్, ఎస్ఈబీ సిబ్బంది, సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో తనిఖీలు

గంజాయి రవాణాపై పటిష్టమైన నిఘా



ఏలూరు పెద రైల్వేస్టేషన్‌లో గంజాయి రవాణాపై కూలీలకు సూచనలు ఇస్తున్న విజయవాడ రైల్వే సీఐ సాయినాథ్

ఏలూరు టౌన్: గంజాయి రవాణాపై రైల్వే పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. విజయవాడ రైల్వే పోలీస్ ఇన్‌స్పెక్టర్, సివిల్ పోలీసులు, జీఆర్పీ సిబ్బంది బుధవారం ఏలూరులోని రైల్వే స్టేషన్ ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. హమాలీలు, సరుకు రవాణా చేసే సంస్థలు, ఇతర సిబ్బందికి గంజాయి రవాణా, బాలికల అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ కె.సాయినాథ్, ఆర్‌పీఎఫ్ పోస్ట్ కమాండర్ బి.శంకరరావు, జీఆర్పీ ఎస్సై డి.నరసింహారావు, ఏఎస్ఐ పి.సైమన్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. విశాఖపట్నం నుంచీ విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్లను, పార్శిల్ కార్యాలయం, అనుమానితుల లగేజీను రైల్వే పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీఐ సాయినాథ్ మాట్లాడుతూ రైల్వే శాఖ రైళ్లు, పార్శిల్ సర్వీసుల్లో గంజాయి రవాణా జరగకుండా నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. గంజాయి, బాలికల అక్రమ రవాణాపై విజయవాడ రైల్వే సీఐ సాయినాథ్ సెల్ నెంబర్ 94406 27545, ఆర్‌పీఎఫ్ కమాండర్ శంకరరావు 97013 73723, జీఆర్పీ ఎస్సై నరసింహారావు 94406 27527కు, డయల్ 100, రైల్వే హెల్ప్ లైన్ 139, జీఆర్పీ హెల్ప్ లైన్ 1512కు ఫోన్ చేసి తెలియజేయాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

'మాకా'పై అసత్యప్రచారాలు తగదు



ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదు వివరాలను వెల్లడిస్తున్న యాజమాన్యం

ఏలూరు టౌన్: మౌలానా అబుల్ కలాం ఆజాద్ (మాకా) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాకా ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజీల నిర్వహణను అడ్డుకునేలా తప్పుడు, అసత్య ప్రచారాలు చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ యాజమాన్యం జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మకు ఫిర్యాదు చేశారు. బుధవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద ఆ వివరాలను వెల్లడించారు. కరస్పాండెంట్ మహ్మద్ వసీఉల్లాహ్, మేనేజింగ్ డైరెక్టరు మొహమ్మద్ ఉస్మా, టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది సుమారు 75 మంది జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్‌కే హాజీ అనే వ్యక్తి, మరికొందరు పాఠశాల యాజమాన్యంపై గత ఐదేళ్లుగా అనేక తప్పుడు ప్రచారాలు చేస్తూ, అసత్య ఆరోపణలతో పాఠశాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తెలిపారు. స్కూల్‌కు అడ్మిషన్లు రాకుండా మేనేజ్‌మెంట్‌పై దుష్ప్రచారం చేయటాన్ని ఖండిస్తున్నామన్నారు. గతంలో ఈ స్కూల్ యాజమాన్యంపై అసత్య ప్రచారాలు, ఫిర్యాదులు చేయటంతో జిల్లా విద్యాశాఖాధికారి, ఉప విద్యాశాఖాధికారి, ఎంఈఓ, జిల్లా అధికారులు ప్రత్యేకంగా నిర్వహించిన విచారణలో స్కూల్ యాజమాన్యం తప్పు చేసినట్టు రుజువు కాలేదని వివరించారు. ట్రస్ట్ యాజమాన్యంపై విష ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్‌కే హాజీ అనే వ్యక్తి ఒక యూ ట్యూబర్‌ను పంపి స్కూల్ యాజమాన్యాన్ని రూ.5 లక్షలు డిమాండ్ చేశారని, లేకుంటే చంపుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా పోలీస్ అధికారులు సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



హరికథాగానం చేస్తున్న ముదపాక బాల సుందరం భాగవతార్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రామకోటి మహోత్సవాల్లో భాగంగా గురువారం విశేష పూజలు చేశారు. ఉదయం విశ్వశాంతి సమాజం సభ్యులు మౌనధ్యానం, భక్తిగీతాలపానలు, హరేరామ సంకీర్తనలు ఆలపించారు. స్వామి వారికి సహస్రనామ పూజలు నిత్య హోమం, స్వామి వారి నిత్య కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి విశేష అలంకరణ చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. తొలుత నగరానికి చెందిన బీకే బిందు అన్నమాచార్య కీర్తనలు శ్రావ్యంగా ఆలపించారు. తాడేపల్లిగూడెంకు చెందిన ముదపాక బాల సుందరం భాగవతార్ విరాట్ పర్వం అనే అంశంపై హరికథా కాలక్షేపం నిర్వహించారు. తొలుత అర్చకులు దివాకరుని వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి కాశీ విశ్వేశ్వర శర్మ విశేష పూజలు చేయగా, రామకోటి విశ్వశాంతి సమాజం అధ్యక్షుడు గాదంశెట్టి రమేష్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

బడ్జెట్‌లో అన్యాయంపై 22 నుంచి ప్రచారం



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీతారాం

ఏలూరు (టూటౌన్): రాష్ట్ర రాజధానిపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మంతెన సీతారాం డిమాండ్ చేశారు. స్థానిక పవరుపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి.కిషోర్ అధ్యక్షతన గురువారం ఏర్పాటుచేసిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో సీతారాం మాట్లాడారు. రాష్ట్ర రాజధాని అంశంపై రాష్ట్రంలోని బీజేపీ నాయకులు ఒకలా, కేంద్ర నాయకులు మరోలా మాట్లాడుతూ రాజధాని సమస్యను మరింత జటిలం చేస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన హామీలను బీజేపీ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేశారన్నారు. బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఈ నెల 22 నుంచి 28 వరకు ప్రచార ఉద్యమం చేపడుతున్నట్టు చెప్పారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. జిల్లాలోని అసైన్డ్, సీలింగ్ భూములను పేదలకు పంచాలని, పేదల సాగులో ఉన్నవాటికి పట్టాలు ఇవ్వాలని కోరారు. నాయకులు ఆర్ లింగరాజు, తెల్లం రామకృష్ణ, ఎం.నాగమణి, జి.రాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.జీవరత్నం, ఎ.శ్యామలారాణి, ఎస్ నర్సింహ, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం



బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా, రైతులకు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా ప్రజలపై భారాలు వేసి, వ్యవసాయ రంగానికి నిధులు కోత పెట్టిన కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా అఖిలపక్ష రైతు సంఘాల జిల్లా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఏలూరులోని బీఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తేవాలని, రైతులకు సమగ్ర రుణమాఫీ చేయాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించాలని, ప్రజలపై భారాలు ఆపాలంటూ నినదించారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు డేగా ప్రభాకర్, ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి.సోమయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి భారీగా నిధులుకోత పెట్టడం దారుణమన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతులను మోసగించారని ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీలకు రూ.లక్షల కోట్లు మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాలు ఎందుకు మాఫీ చేయదని ప్రశ్నించారు. రైతులకు సమగ్ర రుణమాఫీ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	18
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	33
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	20
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	17
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	21
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	18
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	21
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	18
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	18
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	31
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	31
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	32
ఏలూరు - తిరుపతి	16.00	4830	33

వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చేసుకోవాలి



వ్యక్తిత్వ వికాసంపై ముద్రించిన కరపత్రం విడుదల చేస్తున్న అధికారులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): యువత వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చేసుకోవాలని సెట్‌వెల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎండీహెచ్ మెహరాజ్ విద్యార్థులకు సూచించారు. యువజన సర్వీసుల శాఖ, సెట్‌వెల్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం - కెరీర్ గైడెన్సుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూత్ ప్రొఫెషనల్ ఆఫీసర్ జి.ప్రవీణ్ కృష్ణ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థానాలకు వెళ్లడానికి ఉన్నతమైన లక్ష్యాలను కలిగి ఉండాలని, ఆ లక్ష్యాలను సాధించే దిశగా వారి ఆలోచనలు వుండాలని, అలాగే విషయ అవగాహనా లక్ష్యాలను సాధించే పట్టుదల కలిగి వుండాలని సూచించారు. వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పిస్తూ ముద్రించిన కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టీఎం ధనుంజయరావు, పర్యాటక శాఖ మేనేజర్ ఎస్ పట్టాభి రామన్న, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

నాగేశ్వరమ్మకు నివాళి



మధు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నాని, డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

ఏలూరు టౌన్: ఏలూరు నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొట్టు మధు తల్లి కొట్టు నాగేశ్వరమ్మ ఇటీవల మృతిచెందారు. వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని, డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ బుధవారం ఏలూరులోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మధు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో ఏలూరు డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, ఏపీ మెడికల్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ దిరిశాల వరప్రసాద్, కార్పొరేటర్ యర్రంశెట్టి సుమన్, తంగెల్ల రాము తదితరులు ఉన్నారు.